డీజే నిర్వాహకులు, ఆపరేటర్ల సమావేశంలో మాట్లాడుతున్న సీఐ కాంతారెడ్డి

డీజేలకు అనుమతి లేదు

షాబాద్, సెప్టెంబర్ 12: గ్రామాల్లో వినాయక నిమజ్జన సమయంలో డీజేలకు అనుమతి లేదని షాబాద్ సీఐ కాంతారెడ్డి అన్నారు. గురువారం షాబాద్ పోలీస్‌స్టేషన్‌లో మండలానికి చెందిన డీజే నిర్వాహకులు, ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిమజ్జన ర్యాలీలో నిబంధనలకు విరుద్ధంగా డీజే ఏర్పాటు చేస్తే కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఐలు నవీన్‌రెడ్డి, సతీశ్, సిబ్బంది, డీజే నిర్వాహకులు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ జడ్పీటీసీ రాజేందర్‌గౌడ్

షాబాద్, సెప్టెంబర్ 12: స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీసేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ, మాజీ జడ్పీటీసీ జడల రాజేందర్‌గౌడ్ అన్నారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలోని గౌడ సంఘం భవన్‌లో బీసీ ఐక్య వేదిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలకు రిజర్వేషన్ల విషయంలో తీవ్రంగా అన్యాయం జరుగుతుందని చెప్పారు. పార్టీలకతీతంగా బీసీలంతా తమ హక్కుల సాధనకోసం ఉద్యమించాలని సూచించారు. షాబాద్‌లో త్వరలో బీసీ ఐక్యవేదిక భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో షాబాద్ మాజీ సర్పంచ్ తమ్మలి రవీందర్, ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు నర్సింహులు, గౌడ సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, రజకసంఘం జిల్లా జేఏసీ అధ్యక్షుడు చంద్రయ్య, యాదవ సంఘం అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, మాజీ ఎంపీపీ వెంకటయ్య, బీసీ సంఘం నాయకులు దర్శన్, స్వామి, మాసయ్య, సత్యం, జంగయ్య, రాజు, రామకృష్ణ, నర్సింహులు, శ్రీనివాస్, విఠలయ్య, గోపాల్, భిక్షపతి, శివలింగంగౌడ్ పాల్గొన్నారు.

బుక్‌కీపర్‌పై డీఆర్‌డీవోకు ఫిర్యాదు

డీఆర్‌డీవో శ్రీలతకు వినతిపత్రాన్ని అందజేస్తున్న డ్వాక్రా సంఘం మహిళలు

యాచారం, సెప్టెంబర్12: మండలంలోని మల్కీజ్‌గూడ విలేజ్ బుక్‌కీపర్ రాణి అవకతవకలకు పాల్పడిందని, ఆమెపై తగిన చర్యలు చేపట్టాలని కోరుతూ శ్రీవల్లి డ్వాక్రా గ్రూప్ సభ్యులు డీఆర్‌డీవో శ్రీలతకు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. సంఘం గ్రూపునకు వచ్చిన లోన్ డబ్బులను తెలియకుండా డ్రా చేశారని బాధితురాలు వరికుప్పల అలివేలు డీఆర్‌డీవో దృష్టికి తీసుకెళ్లారు. 10మంది గ్రూపు సభ్యులకు 14,42,000 లోన్ మంజూరు కాగా, అందులో ఒక్కొక్కరికీ 1,40,000లను పంపిణీ చేసి మిగతా 42,000 పంపిణీ చేయలేదని తెలిపారు. గ్రూపు సభ్యుల సంతకాలు లేకుండా డబ్బులు వాడుకున్నట్లు ఆరోపించారు. ఈ విషయంపై మండల ఎంపీడీవో, ఏపీఎంకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి డ్వాక్రా సంఘం డబ్బుల అవకతవకలకు పాల్పడిన బుక్‌కీపర్ రాణి, సీసీ జంగయ్య, ఏపీఎం సుదర్శన్‌రెడ్డిపై విచారణ జరిపించి తగిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

చెరువులకు మత్స్యకారుల పూజలు

కడ్తాల్, సెప్టెంబర్ 12: తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామంలో అప్పన చెరువుకు గురువారం మత్స్య పారిశ్రామిక మార్కెటింగ్ సహకార సంఘం ఆధ్వర్యంలో చెరువు వద్ద కట్ట మైసమ్మతల్లికి పూజలు చేసి, చెరువు వద్ద శాంతి పూజలు చేశారు. కార్యక్రమంలో సంఘం గ్రామాధ్యక్షుడు శివానంద్, ప్రధాన కార్యదర్శి అంజయ్య, కార్యదర్శి రాము, సభ్యులు పెద్దరాములు, కృష్ణయ్య, యాదయ్య, శేఖర్ పాల్గొన్నారు.

ట్రస్ట్ సేవలను విస్తృత పరుస్తాం

కడ్తాల్ (తలకొండపల్లి), సెప్టెంబర్ 12: ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ తరపున అందిస్తున్న సేవలను నియోజకవర్గ వ్యాప్తంగా మరింత విస్తృత పరుస్తామని ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేశ్ అన్నారు. గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు-కామినేని దవాఖాన వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ వానకాలంలో వచ్చే విష జ్వరాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ శిబిరంలో 189 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు వైద్యులు అఖిల్, అనిల్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేలమ్మా విజయ్‌రెడ్డి, నాయకులు గోవర్ధన్, తిరుపతి, భూపతిరెడ్డి, నాగయ్య, రాఘవేందర్, మణికంఠ, సాయి, సురేశ్, శివగౌడ్, యాదయ్య, సంజీవ్, శ్రీనివాస్, రవి, లాస్కర్‌నాయక్, సేవ్యా, అశోక్, శ్రీధర్, గోపాల్, నర్సింహా, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

పోషణ్ అభియాన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కడ్తాల్: పోషకాహారంపై వివరిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శబరి

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 12: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం షాద్‌నగర్ ఐసీడీఎస్ సీడీపీవో నాగమణి ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తల్లులు, చిన్నారులకు పోషకాలతో కూడిన ఆహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు జీతాలు, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ వచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేస్తుందని వివరించారు. అనంతరం పోషణ్ అభియాన్ ప్రతిజ్ఞ చేసి అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తయారు చేసిన పౌష్టికాహారాలను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్(డీడబ్ల్యూవో) పద్మజారమణ, డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ శ్రావంతి, డీహెచ్‌ఈడబ్ల్యూ మంజుల, సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, దివ్యాసింగ్, సంధ్య, వెంకటమ్మ, లక్ష్మీబాయి, శమంతకమణి, జయలక్ష్మి, మీన, ఆండాళు, జ్యోత్స్న, రేణుకలక్ష్మి, మున్సిపల్ మాజీ చైర్మన్ విశ్వం, కౌన్సిలర్ శ్రీనివాస్, నాయకులు చెన్నయ్య, శ్రీకాంత్‌రెడ్డి, బాబర్‌ఖాన్, రఘు, బాల్‌రాజు, బస్వం, విజయ్‌కుమార్ రెడ్డి, రాజేందర్‌రెడ్డి, శ్రీను, పురుషోత్తం, అర్జున్‌లక్ష్మణ్, ప్రవీణ్, అశోక్ పాల్గొన్నారు.

కడ్తాల్ : చిన్నారుల్లో మానసిక, శారీరక ఎదుగుదల, ఎముకల పటుత్వానికి పోషకాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సరళాదేవి, శబరి అన్నారు. గురువారం మండల పరిధిలోని కర్కల్‌పహాడ్, రావిచేడ్ గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషకాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలకు పోషకాహారం అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. అనంతరం గర్భిణులకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం లలిత, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, సునీత, సుజాత, వాణిశ్రీ, నసిన్, సువర్ణ, ఆశ వర్కర్లు జాహెద, మంజుల, అనిత ఏఎల్ఎం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అనంతపద్మనాభ స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న హైకోర్టు జడ్జి శ్రీసుధ

భక్తిభావాన్ని పెంపొందించుకోవాలి

కొత్తూరు, సెప్టెంబర్ 12: భక్తిమార్గంలో పయనిస్తే మానసిక ప్రశాంతత లభిస్తుందని హైకోర్టు జడ్జి శ్రీసుధ అన్నారు. కొత్తూరు మండలంలోని పెంజర్ల అనంతపద్మనాభస్వామి ఆలయంలో ఆమె పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పాలకవర్గ చైర్‌పర్సన్ బెజవాడ అనితారెడ్డి జడ్జి శ్రీసుధకు స్వాగతం పలికారు. అనంతరం శ్రీసుధ మాట్లాడుతూ మహిమ గల అనంతపద్మనాభస్వామిని దర్శించుకోవడం గొప్ప అనుభూతి నిచ్చిందన్నారు. ఆహ్లాదకర వాతావరణంలో గడిని అద్భుతంగా నిర్మించారని చెప్పారు. అనంతరం పూజారులు జడ్జికి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాసుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి పూజలు

శంకర్‌పల్లి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన పలు గణనాథులకు గురువారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పూజలు చేశారు. ఎమ్మెల్యే వెంట శంకర్‌పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు.

- చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 12

నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

సీఐ హబీబుల్లాఖాన్

ఫతేపూర్ మూసీ వాగు వద్ద వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న శంకర్‌పల్లి సీఐ హబీబుల్లాఖాన్

చేవెళ్ల రూరల్, సెప్టెంబర్ 12 : వినాయక నిమజ్జనాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించాలని శంకర్‌పల్లి సీఐ హబీబుల్లాఖాన్ అన్నారు.. గురువారం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ మూసీ వాగు వద్ద వినాయక నిమజ్జనాల ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వినాయక నిమజ్జనం కోసం మూసీ వాగు వద్ద ప్రత్యేక క్రేన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి విగ్రహాలను తరలించాలని సూచించారు. అనుమతులు లేకుండా డీజేలు, స్పీకర్లను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సాత విజయలక్ష్మీ ప్రవీణ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్ రాములు, కాశెట్టి చంద్రమోహన్, యాదయ్యగౌడ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు వెల్జాల్ విద్యార్థులు

కడ్తాల్, సెప్టెంబర్ 12: తలకొండపల్లి మండలంలోని వెల్జాల్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థులు, రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ ఖోఖో పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పరమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో పాఠశాలకు చెందిన 13 మంది విద్యార్థులు పాల్గొనగా, ప్రతిభ కనబరిచిన పి.బన్ని, కే.తేజస్విని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఈ నెల 13 నుంచి 15 వరకు జరిగే ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని ఆయన వివరించారు. ఈ మేరకు గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో హెచ్ఎం నసీమ్, ఉపాధ్యాయ బృందం, పీడీ పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, సెప్టెంబర్ 12: అన్నదానం అన్నిదానాల్లో గొప్పదానం అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీలోని మహావీర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేషుడి మండపం వద్ద గురువారం ఎమ్మెల్యే అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, కౌన్సిలర్ నర్సింహగౌడ్, నాయకులు సుదర్శన్‌గౌడ్, మాజీ ఎంపీటీసీ గోపాల్‌గౌడ్, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్, జగన్, కృష్ణ, శ్రీనివాస్, సురేందర్, గోవింద్‌నాయక్, ఆంజనేయులుగౌడ్, రాజు యాదవ్, గణేశ్‌యాదవ్, తేజేశ్వర్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నందివనపర్తిలో అన్నదానం

యాచారం, సెప్టెంబర్12: మండలంలోని నందివనపర్తి గ్రామంలో అమ్మోరుతోట కాలనీలో ప్రతిష్ఠించిన గణపతి మండపం వద్ద అదే గ్రామానికి చెందిన రాఘవేందర్, ప్రసన్న దంపతులు గురువారం రాత్రి అన్నదానం చేశారు. అంతకుముందు గణనాథుడికి ఘనంగా పూజలు చేశారు. కార్యక్రమంలో వేంకటేశ్వర్లు, వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు ఉన్నారు.

అన్నం వడ్డిస్తున్న దాత రాఘవేందర్, తదితరులు

లింగారెడ్డిగూడలో ఒకే వినాయకుడు

షాద్‌నగర్‌రూరల్, సెప్టెంబర్12: ఫరూఖ్‌నగర్ మండలంలోని లింగారెడ్డిగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కలిసికట్టుగా గ్రామంలో ఒకే మండపాన్ని ఏర్పాటు చేసి వినాయకుడిని నెలకొల్పుతూ మరింత ఆధ్యాత్మికతను పెంపొందిస్తూ గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్న లింగారెడ్డిగూడ గ్రామస్తులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, అశోక్, శంకరయ్య, నారాయణగౌడ్, మల్లేశ్, రమేశ్‌గౌడ్, వీరేశ్‌గౌడ్, శ్రీధర్, గణేశ్, చందూయాదవ్, మల్లేశ్, యాదయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతికి సంతాపం

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 12: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి సంతాపంగా ఇబ్రహీంపట్నంలో ఆ పార్టీ నాయకులు గురువారం రాత్రి కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఇబ్రహీంపట్నం బస్టాండ్ వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి నివాళులర్పించారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుంచే వామపక్ష భావాలు కలిగి పార్టీకి ఎనలేని సేవలందించారని ఆ పార్టీ నేతలు కొనియాడారు. ఆయన మృతి పార్టికి తీరని లోటని వారన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు సామేల్, జగన్, బుగ్గరాములు, వెంకటేశ్, శంకర్, ముసలయ్య, యాదగిరి, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఆమనగల్లు మండల కేంద్రంలో..

ఆమనగల్లు : సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణించటంతో ఆమనగల్లు మండల కేంద్రంలోని హైదరాబాద్ -శ్రీశైలం జాతీయ రహదారిపై ఆ పార్టీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకటయ్య, దళిత బహుజన సంఘం నాయకులు రఘురాములు, డేవిడ్, రమేశ్, శంకర్, బాలస్వామి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్స్ అందజేత

షాద్‌నగర్ పట్టణానికి చెందిన దివ్యాంగులు అంజయ్య, గౌసియాబేగంకు హైదరాబాద్ అలింకో సంస్థ ఆధ్వర్యంలో గురువారం బ్యాటరీ ట్రై సైకిల్స్ అందజేశారు. కార్యక్రమంలో దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు, షాద్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

- షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 12

ఘన సన్మానం

షాద్‌నగర్ యువ సైనిక్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది ఆర్మీఅగ్నివీర్ ఉద్యోగం సాధించిన ఆర్మీజవాన్ గణేశ్‌ను అకాడమీ కోచ్ గిరి ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, క్రికెట్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

- షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 12

గణనాథుడి నిమజ్జనంలో యువకుల నృత్యం

కడ్తాల్: వినాయకుడి ఊరేగింపులో పోతరాజుల విన్యాసాలు

వైభవంగా గణనాథుల నిమజ్జనం

కడ్తాల్, సెప్టెంబర్ 12: మండల కేంద్రంలో చండీశ్వర, హన్‌మాన్ యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయక నిమజ్జనోత్సవాలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చండీశ్వర యువజన సంఘం వద్ద నిర్వహించిన వేలం పాటలో పెద్ద లడ్డూను రూ.51,116కు సంఘం సభ్యులు, చిన్న లడ్డూను క్యామ వెంకటేశ్ రూ.13,500కు కైవసం చేసుకున్నారు. హన్‌మాన్ యువజన సంఘం వద్ద పెద్ద లడ్డూను రూ.2.50 లక్షలకు యువజన సంఘం సభ్యులు, చిన్న లడ్డూను రూ.57వేలకు మాదారం రాజేశ్, సుధీర్ దక్కించుకున్నారు. అంతకుముందు ఆయా మండపాల ఆవరణలో అన్నదానం కార్యక్రమం చేశారు. అనంతరం డప్పుచప్పుళ్లు, పోతరాజుల విన్యాసాల మధ్య... గణనాథులను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో నాయకులు, యువజన, కుల సంఘాల నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందజేత

షాద్‌నగర్‌టౌన్, సెప్టెంబర్ 12: షాద్‌నగర్ పట్టణంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయానికి సంబంధించిన ప్రధాన ద్వారాలు, స్వామివారి కల్యాణ రథం కోసం స్థానికుడు ఆకుల వెంకటేశం రూ. 5లక్షల11వేలను మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుకు గురువారం అందజేశారు. అంతకుముందు ఆలయంలో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా విరాళం అందజేసిన వెంకటేశంను అభినందించారు. అనంతరం విరాళాన్ని కర్ణాటక శిల్పులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ నర్సింహ, కో-ఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, స్థానికులు నర్సింహులు, సాయిశ్వర్‌రెడ్డి, భూపాల్, వినోద్, అర్చకులు శ్రీనివాసచార్యులు, తేజ పాల్గొన్నారు.

దాడులు

సిగ్గుచేటు

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 12 : కాంగ్రెస్ సర్కారు హయాంలో ప్రజాప్రతినిధులుగా ఉన్న ఎమ్మెల్యేలకే రక్షణ కరువైందని... ఇలాంటి వారు ప్రజలకు ఏం సేవ చేస్తారని బీఆర్ఎస్ ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షుడు చిలుకల బుగ్గరాములు గురువారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ఎమ్మెల్యేలే బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఇంటిపై దాడులకు పాల్పడడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ ఇంటిపైకి దాడికి దిగేందుకు సవాల్ విసురుతూ...తమ అనుచరులతో దాడులు చేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎమ్మెల్యేలను క్రమశిక్షణ మార్గంలో నడిపించాలని డిమాండ్ చేశారు.

ఎమ్మెల్యేలకు రక్షణ కరువు

మంచాల : కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలకు రక్షణ కరువైనప్పుడు ప్రజలను ఎలా రక్షణ కల్పిస్తారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ అన్నారు. గురువారం మంచాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటిపై కాంగ్రెస్ పార్టీకి చెందిన నేతలు దాడిచేయడం సిగ్గుచేటని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే స్థానిక నాయకులు దాడులకు ఉసిగొలుపుతున్నారని తెలిపారు. ఇకపై ప్రజాప్రతినిధులపై దాడులకు దిగితే కాంగ్రెస్ నేతలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు ఎండీ జానీపాషా పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా బాసూనాయక్

కడ్తాల్, సెప్టెంబర్ 12: మండల విద్యాధికారిగా బాసూనాయక్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు కడ్తాల్ మండలంలో సర్దార్‌నాయక్ ఇన్‌చార్జి ఎంఈవోగా విధులు నిర్వహించారు. ఆయన స్థానంలో కల్వకుర్తి మండలంలో ఎంఈవోగా విధులు నిర్వహిస్తున్న బాసునాయక్ బదిలీపై కడ్తాల్ మండలానికి వచ్చారు.

ఆర్థిక సాయం

యాచారం, సెప్టెంబర్12: మండలంలోని మాల్ గ్రామానికి చెందిన గుడుగుంట్ల ముత్యాలు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. అతడికి దవాఖాన ఖర్చుల నిమిత్తం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీను రూ.10,000 ఆర్థిక సాయాన్ని ముత్యాలు కుటుంబాడికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో పేదలకు ఎలాంటి ఆపద వచ్చినా అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా భావాన్ని పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జహంగీర్, నాయకులు డేరంగుల ఈశ్వర్, కృష్ణ, బాల్‌రాజ్ తదితరులున్నారు.

అనుమానాస్పదంగా

మహిళ మృతి

కొత్తూరు, సెప్టెంబర్ 12: అనుమానాస్పదంగా ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన కొత్తూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. కొత్తూరు సీఐ నరసింహారావు వివరాల ప్రకారం.. కొత్తూరు మున్సిపాలిటీకి చెందిన చాకలి యాదమ్మ (45) అద్దెకు ఉంటున్న ఇంట్లో అనుమానాస్పదంగా మృతి చెంది ఉంది. మృతిరాలి నోరు, ముక్కు వెంట రక్త కారుతూ ఉండటం కన్పించింది. మృతురాలు యాదమ్మ కూతురు సిర్ర రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం యాదమ్మ మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ఆమనగల్లు, సెప్టెంబర్ 12: క్రీడలలో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సీఐ ప్రమోద్‌కుమార్ అన్నారు. ఆమనగల్లు జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో రెండు రోజులుగా మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) లో భాగంగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. గురువారం ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతత, దేహదారుఢ్యం లభిస్తుందని అన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సర్దార్ నాయక్, ఎస్సై వెంకటేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మహముద్, పాండు, పీఈటీ రిజ్వానా, జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న సీఐ ప్రమోద్‌కుమార్